**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 22.05.2017.**

# మైనర్ బాలిక గ్యాంగ్ రేప్ కేసులో కేవలం గంటలోపే నిందితులను అదుపులోనికి తీసుకున్న సిబ్బందికి సి.పి. అభినందనలు.

ది.16.05.2017న మదురానగర్ ఏరియాలో ఒక మైనర్ బాలికను నలుగురు వ్యక్తులు బలవంతంగా తీసుకువెళ్ళి బలాత్కారం చేసిన నిందితులను కేవలం డయల్ 100కు కాల్‌కు ఫిర్యాదు చేసిన గంటలోపే బలత్కారం చేసిన నిందితులను అదుపులోనికి తీసుకుని వారిని అరెస్టు చేసిన సత్యనారాయణపురం పోలీసు సిబ్బందిని ఈ రోజు అనగా ది.22.05.2017న విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించి వారికి నగదు రివార్డులను ఇవ్వడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే.....

ది.19.05.2017న సాయంత్రం 5 గంటల ప్రాంతంలో డయల్ 100కు ఒక వ్యక్తి ఫోన్ చేసి తన కూతురైన మైనర్ బాలికను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రేప్ చేసినట్లు తెలపడంతో వెంటనే అలర్ట్‌అయిన కంట్రోల్‌రూం సిబ్బంది వైర్‌లెస్ సెట్‌ద్వారా సత్యనారాయణపురం పోలీసులకు విషయం తెలుపగా వెంటనే రక్షక్ డ్యూటీలో ఉన్న సత్యనారాయణపురం ఏ.ఎస్.ఐ.శ్రీ వి.టి.రాజుగారు సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ మైనర్ బాలిక ఇచ్చిన సమాచారంలోని బైకు నెంబరును ఆధారంగా చేసుకుని ఆ బైకు నెంబర్‌ను విజయవాడ పోలీసు వారి సి.పి.డాష్ బోర్డ్ ద్వారా బైకును గుర్తించి మధురానగర్ మెయిన్ రోడ్డులో బైకును మరియు మొదటి నిందితుడిని గుర్తించి తదుపరి విచారణ నిమిత్తం పై అధికారులైన ఏ.సి.పి నార్త్ గారు ఆదేశాలమేరకు సత్యనారాయణపురం సబ్-ఇన్స్‌పెక్టర్స్ వారి ఆధ్వర్యంలో ఏ.ఎస్.ఐ. రాజుగారు బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ శ్రీ కే.నాగరాజుతో కలిసి తదుపరి విచారణ చేసి నిందితుని ద్వారా మిగిలిన నిందితుల వివరాలను తెలుసుకుని వారిని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేయడం జరిగింది. ఇది మొత్తం కేవలం డయల్ 100కు కాల్ వచ్చిన గంటలోపే సత్యనారాయణపురం పోలీసులు అసలు నిందితులైన 5గురు యువకులను అదుపులోనికి తీసుకోవడం మరియు అరెస్టు చేయడం జరిగింది.

అత్యంత సున్నితమైన కేసును ఎంతో చాకచక్యంతో మరియు తెలివితేటలతో బాధితురాలి వద్ద నుండి వచ్చిన సమాచారంను ఆధారంగా చేసుకుని కేవలం గంటలోపే నిందితులను అదుపులోనికి తీసుకున్న సత్యనారాయణపురం పోలీసు సిబ్బంది ఏ.ఎస్.ఐ.శ్రీ వి.టి.రాజుగారిని మరియు కానిస్టేబుల్ కె.నాగరాజును నగర పోలీస్ కమీషనర్ గారు అభినందించి వారికి నగదు రివార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పిలు, ఏ.సి.పి.లు మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

---xx---